క్లుప్తంగా

వర్ధంతి సభ విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: అడవిబిడ్డల జీవన స్థితిగతులను అధ్యయనం చేసేందుకు తమ జీవితాన్ని ధార పోసిన ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజి బెత్ దంపతుల 37 వర్ధంతి సభను విజయవం తం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు కనక వెంకటేశ్, జుగ్నాక్ ధర్మేందర్ కోరారు. జనవరి 11న జైనూర్ మండలంలోని మార్ల వాయి గ్రామంలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. బుధవారం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద వర్ధంతి కర పత్రాలు ఆవిష్కరిం చారు.ఉమ్మడి జిల్లా నుంచి ఆదివాసీలు, గిరిజనేతరులు భారీగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మడావి మహదు, కనక కొద్దు, తదితరులు పాల్గొన్నారు.

పెసా గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలి

ఆదిలాబాద్‌రూరల్: ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా గ్రామసభల ద్వారానే ఆరు గ్యారంటీల లబ్ధిదా రులను ఎంపిక చేయాలని ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోవా దౌలత్ రావు మోకాశి, మడి సాయిబాబులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇదివరకే ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శు ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గురు వారం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలను కలవ నున్నట్లు తెలిపారు.

ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

నార్నూర్: ప్రతిఒక్కరూ ఆధ్మాత్మికతను అలవ ర్చుకోవాలని శ్రీమూర్తి రాములు ఆలయ పీఠా ధిపతి శ్రీరాం మహరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని చోర్‌గావ్ గ్రామంలో శ్రీమూర్తి రాములు (శివాలయం) వార్షికోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. మహాపూజ, హోమం, ప్రత్యేక పూజలు చేశారు. యువత చెడు వ్యస నాలకు దూరంగా ఉండి, ఐక్యత సోదర భావాన్ని కలిగి ఉండాలని సూచించారు. కార్య క్రమంలో సర్పంచ్ సంఘం మండల కార్యదర్శి రాథోడ్ సావీందర్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వసతులు కల్పించండి

బోథ్: బోథ్ మేజర్ గ్రామ పంచాయతీలోని వారసంతలో వ్యాపారులు, కొనుగోలుదారు లకు వసతులు కల్పించాలని బీజేపీ జిల్లా కార్య వర్గ సభ్యులు వెంకటేశ్ బుధవారం ఎంపీవో జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బంది పడు తున్నారని అన్నారు. ఆదాయం వస్తున్నా.. సౌకర్యాలు మాత్రం మరిచారని మండిపడ్డారు. వెంటనే సౌకర్యాలు కల్పించాలని కోరారు.

మొదట కొత్త రేషన్ కార్డులు ఇవ్వండి



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచులు

బోథ్: రేషన్ కార్డుల్లో సవరణలు, కొత్త రేషన్ కార్డుల మంజూరు చేసిన తరువాతనే ప్రజా పాలన పేరుతో గ్రామసభలను నిర్వహించి, దరఖాస్తు తీసుకోవాలని బోథ్ మండల సర్పం చులు బుధవారం డిప్యూటీ తహసీల్దార్ మల్లే షకు వినతిపత్రం అందజేశారు. ముందుగా రే షన్ కార్డులు మంజూరు చేయకపోతే గ్రామాల్లో గ్రామసభలను బహిష్కరిస్తామన్నారు. కార్యక్ర మంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షు డు బండారి శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పం చులు పాల్గొన్నారు.

కారు బీభత్సం.. ఇద్దరికి గాయాలు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం కారు బీభత్సం సృష్టించింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని కుమురంభీం చౌక్‌లో ఒక్కసా రిగా కారు దూసుకొచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలమడుగు మండలం దేవాపూ ర్‌కు చెందిన రమాకాంత్, స్వామిలు గాయప డ్డారు. దీంతో స్థానికులు క్షతగాత్రులను రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

కైలాస్‌నగర్: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమా వేశ మందిరంలో గురువారం నిర్వహిస్తున్నట్లు మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి మిల్కా ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే వేడుకలకు జిల్లాలోని దివ్యాంగుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తర లివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

బెల్టుషాపులు మూత పడేనా?

- మద్యానికి బానిసవుతున్న యువత
- ఒక్కొక్క గ్రామంలో ఐదు వరకు బెల్టుషాపులు
- పట్టించుకోని ఎక్సైజ్, పోలీసు అధికారులు

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జిల్లా కేంద్రానికి 7 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఓ గ్రామంలో గతంలో రూ. 6లక్షలకు పైగా ఓ వ్యక్తి బెల్టుషాప్‌ను వేలంలో దక్కిం చుకున్నారు. ఎన్నికల కోడ్ అమలు కంటే ముందు బెల్టుషాప్‌ను కొనసాగించారు. ప్రస్తుతం కొనసాగుతున్నప్పటికీ గ్రామం లో 10 నుంచి 15 మంది ఆదిలాబాద్ వైన్స్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు.

- జిల్లా కేంద్రానికి సుమారు 9 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఓ గ్రామానికి చెం దిన వ్యక్తి రూ. 2 లక్షలకుపైగా వేలం పాట పాడి బెల్టుషాప్ దక్కించుకున్నారు. ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నని రోజులు బెల్టుషాప్ బంద్ చేశాడు. కోడ్ ముగియడం తో ప్రస్తుతం బెల్టుషాప్ యధావిధిగా కొనసాగుతోంది.



లోకారి గ్రామంలోని బెల్టుషాప్

ఆదిలాబాద్‌రూరల్: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కోడ్ అమలులోకి రావడంతో గ్రామాల్లో బెల్టుషాపులపై పోలీసులు, ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు నిర్వహించి మూసివేయించారు. అధికం గా మద్యం బాటిళ్లను వైన్స్ షాపుల నుంచి వాహ నాలలో తీసుకుళ్తున్నారని సమాచారం వస్తే చాలు వెంబడించి దాడులు చేసి సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నాన్ని రోజులు గ్రామాల్లో మద్యం లభించేది కాదు. ఎన్నికల కోడ్ ఈనెల 5న ముగియడంతో తిరిగి గ్రామాల్లో బెల్టుషాపులు దం దా జోరందుకుంది.

విచ్చలవిడిగా బెల్టుషాపులు..

నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉండగా.. ఆదిలాబాద్ రూరల్ మండలంలో 34, జైనథ్‌లో 42, బేల 37, మావల మండలంలో 3 గ్రామ పం చాయతీలు ఉండగా.. ఆయా గ్రామ పంచాయతీలు కలిపి మొత్తం సుమారు 200 గ్రామాలు ఉన్నాయి. అన్ని గ్రామాల్లో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. కొన్ని గ్రామాల్లో ఏకంగా గ్రామాభివృ ద్ధి కమిటీ (వీడీసీ) బెల్టు షాపులకు వేలం నిర్వహిం చి లక్షలాది రూపాయలను తీసుకొని వారే విక్ర యించేందుకు ప్రోత్సాహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మద్యం మత్తులో యువత..

గ్రామాల్లో జోరుగా బెల్టుషాపులు కొనసాగడంతో యువత మద్యానికి బానిసవుతున్నారు. కొందరైతే ఏకంగా మద్యం మత్తులో కుటుంబ సభ్యులపైనే దాడులు చేస్తున్నారు. 24 గంటలు మద్యం అందు బాటులో ఉండడంతో యువత మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతు న్నారు. గ్రామాల్లో బెల్టు షాపులను బంద్ చేయాల ని మహిళలు కోరుతున్నారు. ఎన్నికలప్పుడు కాంగ్రె స్ అభ్యర్థులు బెల్టుషాపులను ఎత్తివేస్తామని హామీ ఇవ్వడంతో కొత్త ప్రభుత్వంపైనే ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టుషాపులను బంద్ చేయించాలని ఆయా గ్రా మాల ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి 'ప్రజాపాలన' గ్రామసభలు

ఇచ్చోడ: మండలంలో ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించను న్నట్లు ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. 28న దేవు ల్‌నాయక్‌తండా, దుబార్‌పేట్, హీరాపూర్ సల్యాద, గుండివాగు, అడేగామ(బి), 29న కామగిరి, దాబా(కె), ముఖరా(కె), దాభా(బి), దర్మంపురి, బావోజి పెట్, 30న చించోలి, మాన్కపూర్, జున్ని, సాథ్‌నం బర్, ముఖరా(బి), జల్దా, 2న ఇచ్చోడ, కేశవపట్నం, నవేగావ్, మల్యాల్, కోకస్‌మన్నూర్, 3న సిరిచెల్మ, నర్సాపూర్, తలమద్రి, 4న అడేగామ(కె), గుం డాల, 5న జామిడి, బోరిగామ, 6న గెర్జం, మాద పూర్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేరడిగొండ: ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సం తోష్ రెడ్డి, ఎంపీవో శోభన ఒక ప్రకటనలో తెలిపా రు. 28న ఆరెపల్లి, లింగట్ల, కొర్టికల్(కె), కొర్టిక ల్(బి), నారాయణపూర్, వాంకిడి గ్రామాల్లో, 29న బందంరేగడి, గుత్వాల, కిష్టాపూర్, యాపల్‌గూడ, రాజుర, ఇస్పూర్, 30న బొందిడి, దర్బతాండ, బో రిగాం, బుద్దికొండ, లఖంపూర్(జి), జనవరి 2న నే రడిగొండ, కుమారి, తర్నం(కె), సవర్గాంరోడ్, బు గ్గారం, 3న నాగమల్యాల్, పీచర, వడూర్, కుంటా ల(కె), వెంకటాపూర్, వాగ్దారి, 4న చిన్నబుగ్గారం, రోల్‌మామడ, 5న తేజాపూర్, 6న కుంటాల(బి)లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బోథ్: ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కోసం అధికారులు తేదీలను ఖరారు చేశారు. 28న నాగాపూర్, వజ్జర్, అందూరు, బిర్లాగొంది. కేశవ్ గూడ, మందబొగడ, 29న చింతలబోరి, బాబెర, దేవుల్‌నాయక్ తండా, నిగిని, పిప్పల్‌ధరి, పార్డి(కె), 30న పార్డి(బి), సాంగ్వి, చింతగూడ, ఘన్‌పూర్, కం టిగాం, లంబాడితండా, 2న మర్లపెల్లి, కరత్వాడ, ధన్నూర్(బి), 3న బోథ్ (బి), సాకెర, కౌఠ(బి), 4న కోట(కె), కుచులాపూర్, సొనాల, 5న పాచ్చెర, నక్క లవాడ, గుట్టపక్కతండా, 6న కనుగుట్ట, పట్నాపూ ర్, గుర్రాలతండా గ్రామాల్లో దరఖాస్తులను తహ సీల్దార్ సుభాష్ చందర్, ఎంపీడీవో సుశీల్, ఎంపీవో జీవన్‌రెడ్డి స్వీకరించనున్నారు.

తలమడుగు: ఈనెల 28నుంచి ప్రజాపాలన గ్రామస భలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు. 28న లక్ష్మీపూర్, పల్లి(కె), లచ్చంపూర్, పల్లి(బి), 29న పల్సి(బి),పల్సి తండా, పల్సి(కె), నందిగాం, 30న కొసాయి, ఉమ్రి, అర్లికే, సక్నాపూ ర్, 2న తలమడుగు, కప్పర్‌దేవి, సుంకిడి, కొత్తూరు, 3న కజ్జర్ల, దేవాపూర్, కుచులపూర్, లింగి, 4న రూయ్యడి, ఝరి, బరంపూర్, చర్లపల్లి, 5న రత్నా పూర్, ఉమ్మడం, 6న డోర్లి గ్రామంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: ప్రజాపాలనలో భాగంగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. గురు వారం మండలంలోని కచికంటి, చిట్యాల్‌బోరి, పొచ్చర, దిమ్మ, లాండసాంగ్వి, అర్లి(బి) గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మికాంత్‌రావు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిరికొండ: గ్రామసభల్లో ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో పి.సురేశ్ బుధ వారం తెలిపారు. 28న సిరికొండ, వాయిపేట్, 29న సోన్‌పెల్లి, మల్లాపూర్, 30న రాంపూర్(బి), పొన్న, కొండపూర్, 2న సుంకిడి, పోచంపల్లి, 3న నేరడిగొం డ(జి), నారాయణపూర్, లచ్చింపూర్, 4న కుం టాగూడ, రిమ్మ, 5న రాయిగూడ, కన్నాపూర్, ఫకీర్ నాయక్‌తండా, 6న జెండాగూడ, ధర్మసాగర్‌లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

తుడుందెబ్బ డివిజన్ కమిటీ ఎన్నిక



దుర్వ విశ్వేశ్వర్



కనక ప్రభాకర్

నార్నూర్: తుడుందెబ్బ డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా మండలంలోని దుప్పాపూర్ గ్రామానికి చెందిన కన క ప్రభాకర్‌ను బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఇంద్రవెల్లి స్ఫూర్తితో ఆదివాసీ గిరిజనుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు.

బోథ్: తుడుందెబ్బ బోథ్ డివిజన్ కమిటీ అధ్యక్షుడి గా మండలంలోని కరత్వాడ గ్రామానికి చెందిన దుర్వ విశ్వేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీ వల ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్తూపంవద్ద తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో బోథ్ డివిజన్ కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడి గా ఆత్రం మహేందర్, ఉపాధ్యక్షుడిగా కుర్మె రా జన్న, ప్రధాన కార్యదర్శిగా మెస్రం నాగ్‌నాథ్, సహా య కార్యదర్శిగా కుంచం గంగాధర్, కోశాధికారిగా తొడసం ఇస్తారి, ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు.

ఆర్థిక సాయం

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని యువ కుడు ప్రభాకర్ మృతి చెందడంతో బాధిత కు టుంబాన్ని మాజీ సర్పంచ్ పవార్ రవీందర్ నాయక్ పరామర్శించి కుటుంబసభ్యులకు రూ. 5వేలు అందించి మానవత్వం చాటుకు న్నారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవ డానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్, ముండే, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



ఆలయం వద్ద ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శిం చుకున్నారు. బుధవారం కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సం దర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మొక్కు లు తీర్చుకున్నారు. ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలని వేడుకున్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న

- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: ప్రజా గొంతుక అయి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ఆది లాబాద్ మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధ వారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వ హించారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైతే స్పందించాలన్నారు. ప్రజల పక్షాన నిల బడుతూ వారికి అన్ని విధాలా అండగా నిలబడా లని, కార్యకర్తలు అధైర్యపడకుండా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చే యాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయ ని పక్షంలో ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ రావుత్ మనోహర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షుడు అజయ్, మెట్టు ప్రహ్లాద్, సాజిద్, రాజేశ్వర్, లింగారెడ్డి, స్వరూపరాణి, బొడగం మమత, సలీం, కరుణ పాల్గొన్నారు.

బస్సులు పునరుద్ధరించాలని వినతి



డిపో మేనేజర్‌కు విన్నవిస్తున్న నాయకులు

బోథ్: బోథ్ మండల కేంద్రం నుంచి పలు గ్రామా లకు బస్సులను పునరుద్ధరించాలని కాంగ్రెస్ నాయకులు బుధవారం నిర్మల్, ఆదిలాబాద్ బస్సు డిపో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బోథ్ నుంచి ధన్నూర్, కండిపల్లె, బోథ్ నుంచి మర్ల పెల్లి మీదుగా నిగిని గ్రామాలకు బస్సులను పునరు ద్ధరించాలని కోరారు. హైదరాబాద్ నుంచి బోథ్, సొనాల వరకు సూపర్ లగ్జరీ బస్సును పూర్తిస్థాయి లో నడపాలన్నారు. బోథ్ నుంచి కనుగుట్ట, కౌఠ(బి), సొనాల వరకు స్కూల్ టైంలో బస్సులు నడపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహేం దర్, గట్ల గంగాధర్, షేక్ అబూద్, రాజశేఖర్, సాయికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల శోభాయాత్ర

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గో పాలకృష్ణ మఠం నుంచి జిల్లా కేంద్రం సమీపంలోని బెల్లూరి అయప్ప స్వామి ఆలయం వరకూ బుధ వారం అయ్యప్ప స్వాముల శోభాయాత్ర నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కేరళ శబరిమల సన్నిధా నం నుంచి బ్రహ్మశ్రీ జయరామన్ నంబూద్రి హా జరై బెల్లూరి ఆలయంలో మండలి పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామచం ద్ర గోపాలకృష్ణ మఠాధిపతి శ్రీ శ్రీ యోగానంద సర స్వతి స్వామి, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

ఈపీఎఫ్‌వోపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఈవో వెంకట రమణ

ఎదులాపురం: ఈపీఎఫ్‌వోకు సంబంధించి పూర్తిస్థా యిలో అవగాహన ఉండాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ లింగంపల్లి వెంకటరమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఆర్డీఏ కార్యాలయంలో ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం అవగాహన కల్పించారు. ఈపీఎఫ్‌వోకు సం బంధించిన వివిధ అంశాల గురించి వివరించారు. పీఎఫ్ సమస్యల పరిష్కారాలను సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది మల్యాల లక్ష్మణ్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు ఘన స్వాగతం



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధ వారం జిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మావల జాతీయ రహదారి వద్ద మంత్రికి ఘన స్వాగతం పలికారు. పుష్పగు చ్ఛాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్తు మల్లేష్, బోరంచు శ్రీకాం త్ రెడ్డి, జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, కంది శ్రీనివాస రెడ్డి, ఆడె గజేందర్, బాబన్న, రూపేష్ రెడ్డి, ధర్మ పురి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను జిల్లా వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు కలిశారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రిని కలిసిన సర్పంచులు..

నార్నూర్: మండల సమస్యలను పరిష్కరించాలని బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన పంచాయ తీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో వినతిత్రం అందజేశారు. సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్, మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావులు మాట్లా డుతూ నార్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. తాడిహత్నూర కు నుంచి గాదిగూడ ఎల్లాపూర్ వరకు డబుల్ రోడ్డు, మండలంలోని మల్లెంగి, కొత్తపల్లి–హెచ్, ఎంపల్లి, మారప్పాగూడ గ్రామాల యందు చెరువుల నిర్మాణం చేపట్టాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు కనక ప్రభాకర్, మాడవి రూప్‌దేవ్, విష్ణు ఫడ్, రామేశ్వర్ రాథోడ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: జిల్లా పర్యటకు వచ్చిన మంత్రి సీత క్కను ఆదిలాబాద్‌లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్పంచులు ఆడె అనిత, సోలంకి గీతాలు కలిసి శాలువాతో సత్కరించారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కిరాణ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ముక్క శ్రీనివాస్, నాయకులు ఆడె జనార్దన్, ఎరడ్ల చంద్రశేఖర్, బుక రాములు, అను పట్ల సంజీవ్ కుమార్, ఈర్ల శ్రీకాంత్ తదితరు లున్నారు.

గ్రామసభలు విజయవంతం చేయండి



నేరడిగొండ: మాట్లాడుతున్న ఎంపీపీ రాథోడ్ సజన్



తాంసి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాజు



జైనథ్: మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్



బేల: మాట్లాడుతున్న ఎంపీడీవో మహేందర్‌కుమార్

తలమడుగు: గ్రామసభలను విజయవంతం చేయా లని ఎంపీవో దిలీప్ కుమార్ కోరారు. బుధవారం మండలంలోని సుంకిడి రైతువేదికలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కొత్త ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న ప్ర జాపాలనను విజయవంతం చేయాలన్నారు. దర ఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుప ర్చాలన్నారు. గ్రామసభలో ప్రజలకు ఎలాంటి ఇ బ్బంది కలగకుండా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం పీపీ రాథోడ్ సజన్ అన్నారు. బుధవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో అన్నిశాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు గ్రామాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. సమావే శంలో ఎంపీవో శోభ, డిప్యూటీ తహసీల్దార్ జగ దీశ్వరీ, అధికారులు పాల్గొన్నారు.

జైనథ్: కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల వారీగా ఆరు గ్యారంటీల కోసం అర్హులైన వారి నుంచి అధికారు లు దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. కార్యక్ర మంలో ఎంపీవో వెంకట్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

తాంసి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యార్యంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జెడ్పీటీసీ రాజు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహిం చారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలనపై అధికారు లు సర్పంచ్‌లకు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ప్రతీ గ్రామంలో గ్రామసభ ద్వారా గ్రామాలకు కేటాయించిన తేదీల్లో సభలను నిర్వ హించాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రేఖ, ఎంపీవో సుధీర్ రెడ్డి, సూపరిటెండెంట్ రవీందర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సదానంద్, సర్పంచ్ లు, కార్యదర్శులు, ఏఈవోలు పాల్గొన్నారు.

బేల: ప్రజాపాలన గ్రామసభలో అర్హులైన ప్రతికు టుంబం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మహేందర్ కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పం చాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తు ఫారంలను సైతం ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కుటుంబాల సంఖ్య ఆధారంగా ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటర్‌ల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. సమావేశంలో ఎం పీవో సుమీర్ హైమద్ పాల్గొన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు సాగర్

ఇచ్చోడ: కరోనాపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థు లకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు. తరగతి గదిలో భౌతిక దూరం పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, రాజీకిర ణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.